


హాల్లో కూర్చుని పుస్తకం చదువుకుంటున్న అనంత్— తలొంచుకుని అడుగులో అడుగు వేసుకుంటూ బైటనుండి నెమ్మదిగా హాల్లోకివస్తున్న భార్యనుచూసి—

"అలా ఉన్నావేం అర్చనా?" అని అడిగాడు.

పుస్తకంలో నుంచి సగం ముఖం కన్పిస్తున్నా భర్తను చూసి తన చిరాకును కనబడనీయకుండా మౌనంగా మేడమీదకు వెళ్ళి పోయింది.

భార్య ముఖంలోని భావాలేమీ చదవలేక పోయాడు అనంత్. పుస్తకం సోఫాలో పడేసి మేడమీదకు వెళ్ళాడు. అర్చన గది ముందు నిలబడి తలుపు తట్టాడు... జవాబు లేదు. తలుపులు తెరుచుకోనూ లేదు. కొంతసేపలా నిలబడి తిరిగి నెమ్మదిగా మెట్లు దిగుతున్నాడు.

"ఎక్కడికి వెళుతున్నారు?" అని అధికార పూర్వకంగా వినిపించిన భార్య కంఠధ్వని విని ఆగి, కుడిభుజం మీదుగా తలత్రిప్పి వెనక్కి చూశాడు. సగం తెరచివున్న తలుపుల మధ్య నిలబడి వుంది అర్చన. ఆమె ముఖంలో ప్రశాంతతకు బదులుగా ఏదో ఆందోళన కన్పిస్తుంది.

"ప్రతి రోజూ సాయంకాలం ఎక్కడికి వెళతాను. కాన్వెంటుకు వెళ్ళి పిల్లల్ని తీసుకురావద్దా?" అని అన్నాడు అనంత్.

"నాకు బజార్లో పనుంది అలా వెళ్ళి వచ్చేటప్పుడు పిల్లల్ని తీసుకువస్తాలెండి" అని మొట్టమొదటి సారిగా కాన్వెంటుకు వెళ్తానంటున్న భార్య వంక చూసి "నీ యిష్టం" అని నవ్వి, తిరిగి పుస్తకంలో మునిగి పోయాడు అనంత్.

* * *

"అమ్మా!... నాన్న దగ్గర పడుకుంటామే..." అంటూ గోల చేస్తున్న యిద్దరి పిల్లల్ని కసిరికొట్టి, తన వద్దే పడుకోబెట్టుకుంది అర్చన.

అనంత్ గదిలోకి వచ్చేసరికి పిల్లలిద్దరి మధ్యా నిశ్చింతగా నిద్రిస్తున్న భార్యను చూసి ఆశ్చర్యపోయాడు. యిక, అర్చన క్లబ్‌లు, మీటింగులు,మహిళా సమావేశాలూ అన్నీ బంద్ అన్నమాట! అనుకున్నాడు.

అనంత్ మొట్టమొదటిసారిగా మంచం మీద ఒంటరిగా పడుకున్నాడు

* * *

"ఏమండోయ్! మీరు కొంచెందూరంగా వుండండి!..." అన్న అర్చన మాటలకు "ఎందుకూ?"అన్నాడు నవ్వుతూ అనంత్.

"ఎందుకంటారేమిటి? మీ బట్టలు పాడైపోతాయి."తలమీద నీళ్ళు దిమ్మరించుకుంటూ అరిచింది అర్చన.

"ఫర్వాలేదు, కుంకుడురసం పోస్తాను."

"యివ్వాళ రమ్మని పిలవలేదుగా!" కసిరినట్లు అన్న భార్య మాటలకు మారు మాట్లాడకుండా బాత్‌రూంలో నుండి వచ్చేశాడు.

చిరిపివేష్టలకు స్వస్తి చెప్పాడాపూట అతను.

* * *

"పిల్లలేరి?" భోజనం ముందు కూర్చుంటూ అడిగాడు అనంత్.

"వాళ్ళు ముందే తినేశారు." నేతి గిన్నె అతని దగ్గరగా పెడుతూ అన్నది.

"నువ్వు భోంచేయవా?"అని అడిగాడు.

"ఈ పూట నాకాకలిగా లేదు." అని ముక్తసరిగా జవాబిచ్చి వెళ్ళిపోయిన భార్య ప్రవర్తనకు ఆశ్చర్యపోతూ ఏదో అయ్యిందని పించి లేచాడు.

ఆ పూట అనంత్ అసంతృప్తిగానే భోజనం ముగించాడు.

"అదేమిటి!... ఈ బట్టలన్నీ యిలా బీరువాలోకి వచ్చాయేం?" బీరువా ముందు నిలబడి అడిగాడు అనంత్.

"అందరి బట్టలూ కలిసుంటే పిల్లలు అన్నీ కెలికేస్తున్నారు. అందుకని మావి వేరుగా వుంచాను. నలిగిపోకుండా వుంటాయి." అన్న అర్చన మాటలు సమంజసమే అనుకున్నాడు. చొక్కా వేసుకుని "అర్చనా! చొక్కా గుండీలు పెట్టు" అన్నాడు

"అవతల దోభీ కాచుక్కూర్చుంది." అంటూ పాత బట్టలను తీసుకుని గదిలోంచి బైటకు వెళిపోయింది

ఆఫీసుకు పోబోతూ మరోసారి భార్యను కేకేశాడు మామూలు కోసం. మరోపిలుపుకు —"ఏమిటి?" అంటూ ముఖానికి పసుపు రాసుకుంటూ మానె ఖంతో గదిలోకి వచ్చిన భార్యను చూసి మౌనంగా ఆఫీసుకు వెళిపోయాడు.

ఆరోజు అతనిచేత ఆఫీసులో అందరూ వేడివేడిగా తిట్లు తిన్నారు.

* * *

"చూడు.. నిన్నే.. ఏయ్ అర్చనా..." నిద్రపోతున్న భార్యను తట్టి లేపుతున్నాడు అనంత్. కొంతసేపటికి నిద్రమత్తులో "ఏమిటండీ?... అర్ధరాత్రి వేళ ..." నసుగుతూ విసుక్కుంది అర్చన.

"బైట వెన్నెల ఎంత వృధా అవుతోందో చూడు" అన్నాడు.

"అబ్బబ్బ... వెన్నెల రేపుంటుందిగా..." అంటూ దుప్పటి ముసుగేసిన భార్యవంక కొన్ని క్షణాలు చూసి, ఆమె కిరువైపులా నిద్రిస్తున్న పిల్లల్ని ముద్దాడి తన మంచం మీద కొచ్చి పడుకున్నాడు అనంత్.

ఆ రాత్రి అన్నీ పీడకలలే!

* * *

భార్యా భర్తల మధ్య నిశ్శబ్దం తాండవిస్తోంది. అర్చనకిక ఆ గదిలో పనిలేకున్నా అవీ యివీ చూస్తూ సర్దుతుంది.

అనంత్ ఏదో నిశ్చయాని కొచ్చినట్లు బరువుగా నిట్టూర్చి, జేబులో నుండి కొన్ని కాగితాలు తీసి భార్య కెదురుగా వున్న టేబుల్ మీద పడేసి "అదిగో—ఆ కాగితాలు కూడా నీ వెంట తీసుకువెళ్లు" అని గంభీరంగా పల్కిన భర్త వంక నివ్వెరపోయి చూసి "ఏమిటవి?" అని ఆశ్చర్యంగా ప్రశ్నించిన అర్చనకు "చూసి చదువుకో" అని సమాధాన మిచ్చాడు అనంత్.

ఆమె వణికే చేతులు కాగితాలు తిప్పే, అదిరే మనసు చదివింది. ఆమెకు, పిల్లల పేరిట తన సగం ఆస్తి వ్రాసి యిచ్చిన వీలునామా. అతని సంతకం మాత్రం పెట్టి వున్న తెల్ల కాగితం ఒకటి!

"ఏమిటిది?" క్షీణ స్వరంతో అడిగింది అర్చన.

"నువ్వాడుతున్న నాటకానికి బహుమానం" వ్యంగ్యంగా అన్నాడు.

"నాటకమా...!"

"అవును- పిల్లల్ని తీసుకురావడానికి కాన్వెంటుకు నీవే ఎందుకు వెళ్తున్నావో, పిల్లలు మనకంటే ముందే భోంచేసి నీదగ్గరే ఎందుకు పడుకుంటున్నారో, నీకు రోజుకొక పూటే ఎందుకాకలి అవడంలేదో—బీరువాలో నా బట్టలు వేరుగా ఎందుకున్నాయో, వెన్నెల రేపెందుకు రాదో, ఈ రోజు మీ యింటి నుండి టెలిగ్రాం ఎందుకొచ్చిందో నీ వెంత విచిత్రంగా మారిపోయావో, ఎందుకిలా ప్రవర్తిస్తున్నావో నాకు తెల్సిపోయింది. నీ ఆలోచనలు కూడా తేటతెల్లమై పోయాయి. పైకి మాత్రం నటన."

"తెలిసే ఎందుకాపుతున్నారు?"

"ఆపడం లేదు. ఆలోచించమంటున్నాను- అది నిజమని నమ్మవద్దంటాను."

"మీకు చెప్పిన డాక్టరే నాకూ చెప్పింది. ఆయన మాటలుకూడా నమ్మవద్దంటారా?"

"డాక్టర్!... హుం!... నన్ను చూస్తుంటే తెలియడంలేదా?"

"మిమ్మల్నెందుకు చూడాలి? మీరే నన్ను చూడ్డంలేదంటే!"

"నిజమే! అందమైన నీకు, ఈ జబ్బు ఎక్కడ అంటుకుంటుందోనని పారిపోతున్నావు."

"చూశారా! నిజాన్ని మీరే అంగీకరించారు...అయితే మీకా జబ్బు వుందన్నమాటేగా!"

"అర్చనా! అర్చనా!!... నీకెలా బోధపర్చాలో అర్థం కావడంలేదు."

"వద్దండి! వద్దు. ఈ భయంకరమైన వ్యాధి యింకొకరికి సోకకూడదు. అది మరొకర్ని వరించకముందే యిక్కడ్నుంచి వెళ్లిపోవడం మంచిది."

"ఎవడో చేతకాని డాక్టర్ మాట పట్టించుకుంటావెందుకు?"

"డాక్టరన్నవాడు అనవసరంగా ఎవర్నీ క్షోభ పెట్టడు."

"అయితే-భర్తనే మమకారం కూడా లేదన్నమాట నీకు!"

"మమతానురాగాలను కూడా తినేస్తుందండీ జబ్బు!- అందుకే దూరంగా వెళ్లిపోతున్నా."

"పోతే నువ్వుపో!...పిల్లలెందుకు?!"

"వాళ్లు సుఖంగా వుండడం నాక్కావల్సింది."

"అ...ర్చ...నా!"

"చూడండి! యింట్లో వుంటూ మిమ్మల్ని వేరుగా చూస్తుంటే- మీకూ నాకూ బాధే! ఒకే యింట్లో రెండు కుండలు ఉడుకుతుంటే, నలుగురూ అనుమానించకుండా, అవమానించకుండా వుండాలనే...ఈ ప్రయాణానికి నిశ్చయించుకున్నాను"

## వ్యత్యాసం

— రామసూరి

ఒక్కరోజైనా
ఆకాశంలో మబ్బులా
ఎక్కడికో ఈ పరుగు
ఎందుకో గుండెల్లోంచి వచ్చే
ఈ కన్నీరు –
లోయల్లోంచి
కొండల్లోంచి
ఈ ప్రకృతి గుండెల్లోంచి
పలకరించే
చైతన్యాన్ని
ఎద లోతుల్లో
పదిలంగా దాచుకునే
ఈ పువ్వులు
సాయంత్రానికి
రాలిపోతామని తెలిసి కూడా
నవ్వుతూ పలకరిస్తాయే!
కానీ
నేను ఎదురుగా
ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు
కన్నుగీటి పలకరిస్తున్నా
క్షణ క్షణానికీ
చతికిలపడి పోతానేం???


"అర్చనార్చనా! ... నాకేజబ్బూలేదు. వేరే డాక్టర్ ఏమన్నాడో తెలుసా ?''

''వద్దు. వేరే డాక్టర్‌తో నాకుపనిలేదు. నమ్మకం వుంది నాకు."

"అయితే... యిన్నాళ్ల బంధం !..."

''అది చిటికి చిటికి పోతుందనుకో లేదండీ !''

''మానవత్వమైనా దాగుందా నీలో!..''




# అర్చనా! అర్చనా!!

''లేదు ఆమాటకొస్తే మనిషినేకాదు''

''మనసూ, మమతున్న భార్యేనా యిలా ప్రవర్తించేది?''

''మిమ్మల్ని ఓదార్చే నేర్పుగాని, సేవలు చేసే ఓర్పుగాని నాకు లేదు. నాకు నా సౌఖ్యం కంటే భవిష్యత్ ముఖ్యం. పిల్లలు మనిద్దర్లో ఏ ఒక్కర్నీ ఏవగించుకోవడం నా కిష్టం లేదు.''

''పిల్లల వంకన నువ్వు నన్ను అసహ్యించుకుంటున్నావు.''

''అలా అంటారని తెలుసు. ఏక్కడున్నా మీ మేలే కావాలి.''

''అందుకే నిజం తెల్సుకోకుండా విడిచి వెళ్ళున్నావు.''

''అవును. సతీ సుమతిలాగా కుష్ఠురోగైన భర్తను భరించే శక్తిగాని, బాగు చేసుకునే పాతివ్రత్యంగాని నాకు లేదు'' అని గదిలోనుంచి బైటకు వెళిపోయింది అర్చన.

అనంత్ శిలా విగ్రహంలా నిల్చున్నాడు. టేబుల్ మీదున్న పిలునామా కాగితాలు గాలికి కదులుతూ అతన్ని గేలి చేస్తున్నట్లున్నాయి.

* * *

''డాక్టర్! నాకీ జబ్బు వస్తుందని అర్చన కెందుకు చెప్పారు?'' ఆవేశంగా అడిగాడు డాక్టర్ని అనంత్.

''అది నా బాధ్యత'' ముక్తసరిగా అన్నాడు డాక్టర్.

''ఎంత పని చేశారండి!... యిప్పుడు నేను ఒంటర్ని'' బాధా తప్త హృదయంతో అన్నాడు అనంత్. మళ్లీ అనంత్ అన్నాడు.

''నాకు తెల్సు డాక్టర్! ఏదైతే ఆమెకు తెలియకూడదనుకున్నానో, యింత ప్రాకులాట అంతా వ్యర్థం అయ్యేరోజు వస్తుందనుకున్నాను అలాగే అయ్యింది. అర్చనను దూరం చేసింది.''

''అందర్నీ దూరంచేసే భయంకరమైన అంటువ్యాధి అనంత్.'' అని డాక్టర్ అన్న వెంటనే లేచి నిలబడి ''క్షమించండి. అంటువ్యాధి కదూ!'' అని బైటకు వెళ్లిపోయాడు అనంత్.

డాక్టర్ బిత్తర పోయాడు.

* * *

(38 వ పేజీ చూడండి)

మీ అబ్బాయి చదువు! ఉజ్జ్వల భవిష్యత్తు!! త్వరపడండి!!!

కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి '79 లోనే!
భువనేశ్వర్, అమరావతీనగర్, తిరువేంద్రం, బీజపూర్ స్కూళ్లకుకూడా!
ఇప్పుడే శిక్షణ తరగతులు ప్రారంభం - వెంటనే మీ అబ్బాయిని చేర్పించండి.
బాబుకు 2–7–79 కి 10 సం.లు నిండి 11 సం లోపుగ వుండాలి
షెడ్యూల్డు జాతులు, డిఫెన్సు సర్వీసువారలకు ప్రత్యేక రిజర్వేషన్లు.
పరీక్షలు ఇంగ్లీషులోనైనా, తెలుగులోనైనా వ్రాయుటకు శిక్షణ గలదు.
అలస్యం అమృతం విషం - వెంటనే వచ్చి చేరండి - వివరములు వ్రాయండి
గురుకుల పద్ధతిలో ఇంటిని మరపించు చక్కని హాస్టలువసతి గలది
ఈ పరీక్షల నిర్వహణలో 17 సం॥ల ప్రఖ్యాతిగల మేటి విద్యాలయం.

**శ్రీ విద్యావిహార్** ఫోన్ : **22084**

**లలితానంద నగర్, రింగ్‌రోడ్డు, గుంటూరు-6.**

SAVITA

యం.వి పూర్ణచంద్రరావు. B A B.T. యం.వి రామకృష్ణారావు
ప్రిన్సిపాల్ డైరెక్టర్



శుభవార్త
నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు
డా. ఎస్. ఎస్. రావు, M.B.H., R.M.P.
గారిని సంప్రదించండి :
**రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,**
చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాదు,
హైదరాబాదు-500004 ( ప్రీమియర్ కేఫ్ సందులో )

శరీరబలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి సన్నగానుండి ఏమందువలనలావుకాకపోవుట అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరములబలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తి కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపునొప్పి, గ్యాస్టిక్ ట్రబుల్స్ లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట స్త్రీల ముట్టు కట్టునొప్పి, కుసుమవ్యాధి [ఏ రంగైనాసరే] మూత్ర వ్యాధులు మూత్రాశంకు సుఖవ్యాధులు, స్త్రీలకు గాని- పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేక పోవుట. వీపునొప్పి, నడుమునొప్పి, కీళ్ళ వ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనాచర్మము గళసరి ఎక్కుట, బోదకాలు, జ్వరం, పక్షవాతం, మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు.
పరీక్ష ఫీజు రు. 12/-. చికిత్సకు అదనం.

నవంబరు నెల క్యాంపులు : 4వ తేది : విజయవాడ: మోడరన్ కేఫ్, గాంధినగర్— 5వ తేది : గుంటూరు : ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్ — 6వ తేది : ఏలూరు : వసంతమహల్ లాడ్జి, 7వ తేది : తాడేపల్లిగూడెం : శాంతినివాస్ లాడ్జి. రైల్వే స్టేషన్‌వద్ద — 8వ తేది : నిడదవోలు : రాజకమల్ లాడ్జి—9వ తేది : కాకినాడ : విజయా లాడ్జి, గవర్నమెంటు హాస్పిటల్‌వద్ద—10వ తేది: అనకాపల్లి : శ్రీనివాసా లాడ్జి, జి. టి. రోడ్ — 11వ తేది : శ్రీకాకుళం : బృందావన్ లాడ్జి — 12వ తేది : విజయనగరం, జ్యోతి విహార్ — 13, 14 తేదీలు : వైజాగ్ : బృందావన్‌లాడ్జి, డాబా గార్డెన్స్—15, 16 తేదీలు : రాజమండ్రి : శాంతినివాస్ లాడ్జి — 17వ తేది : భద్రాచలం : నాగిరెడ్డి సదన్ — 18వ తేది : కొత్తగూడెం : శ్రీ రామా లాడ్జి — 19వ తేది : ఖమ్మం : శేష్‌మహల్ లాడ్జి — 20వ తేది : వరంగల్ : నటరాజహోటల్ — 21వ తేది : కరీంనగర్ : ప్రకాష్ లాడ్జి— 22వ తేదీనుండి హెడ్డాఫీస్.

SWASTIK

## అర్చనా! అర్చనా!!

(16 వ పేజీ తరువాయి)

ఒక విచిత్రమైన పదార్థం లాంటివాడు అనంత్ ఏదీ అంత తేలిగ్గా నమ్మేరకం కాదు జరిగేది జరగక మానదూ అనే తత్వం గలవాడు. వచ్చేదేదీ రాకమానదంటూ తనకు తాను ధైర్యం చెప్పుకుంటున్నా "వేరే డాక్టర్‌తో సంప్రదిస్తే!" అన్న అంతరాత్మ ఘోషను "నిజమైతే!" నన్నా మనసు భయం, పిరికితనం మింగేసింది. తన భార్యకు మాత్రం తెలియకుండా జాగ్రత్తపడాలనుకున్నాడు. వ్యాధి వస్తుందన్న మాత్రాన—

భర్తైనాసరే చీడపురుగులాంటివాడా! నిన్నటిదాకా తాకి ఆనందించిన శరీరంపై అసహ్యం, ఏవగింపు, రోత. ఎందుకు? భార్యాభర్తలై నడిచిన ఏడడుగుల బంధమిదేనా? పదేళ్ళు కలిసి కాపురం చేసి యింత తేలిగ్గా త్రుంచిన బంధాన్ని తిరిగి ముడివేయాలనుకోవడం తెలివితక్కువతనం అనుకున్నాడు అనంత్.

* * *

పుట్టింటికి అర్చన వెళ్ళిన కొన్ని రోజులకు ఆమె దగ్గర్నుండి అనంత్‌కు పుత్తరం వచ్చింది, పిల్లలిద్దర్నీ హాస్టల్లో వుంచినట్లు. అదేం పెద్ద విశేషం కాదనుకున్నాడు కాని—ఉత్తరంలో చివరి వాక్యాలు కోపం కల్గించాయి

"...మీరు మరో స్త్రీతో సంబంధాలు పెట్టుకుంటున్నారట. యిది మీకు తగని పని. పిల్లల భవిష్యత్ ఆలోచించే మీరీ అవినీతికి పాల్పడుతున్నారా?" అని -అంటే?—

అలా చేయవద్దనే అర్థింపా? అలా చేయలేరనే బెదిరింపా? అలా చేస్తే శిక్షిస్తాననే హెచ్చరికా?!" అలా అనుకున్న క్షణంలో అసహ్యం, కోపం, అర్చన మీద కల్గింది.

అనంత్ మొట్టమొదటి సారిగా వేశ్యా వాకిట నిలుచున్నాడు. ఈ విషయం స్నేహితుడు శంకరానికి తెల్సి, అతనన్న మాటలు యివి—

"ఆడది వెళ్లినంత మాత్రాన బ్రతకలేక కాళ్ళా వేళ్ళాపడి తెచ్చుకునే మగాడ్ని

మాత్రం కాదని నిరూపిస్తున్నావంతే!" ఆ మాటలు లక్ష్యపెట్టలేదు అనంత్.

కొన్నాళ్ళకు మరో వుత్తరం. "...మీరు రెండో పెళ్లి వ్యవహారాలు మొదలు పెట్టి నట్టుగా విన్నాను. అలాంటిదే జరిగితే, అవే ఏర్పాట్లు నేనిక్కడ చేసుకోవాల్సి వస్తుంది" చదివాడు పదిసార్లు. చింపి ముక్కలు కాల్చి వేస్తుంటే మనసు కసిదీరా నవ్వుకుంది. కాని—

లంకంత భవనంలో తానొక్కడే వుండడం అనంత్‌కు మహా నరకంగా వుంది. అంతే! అర్చనకు తెలియకుండా హాస్టల్లో పిల్లల్ని తీసుకుని రాత్రికి రాత్రే వూరొచ్చేశాడు. ఆ రెండో రోజునే అర్చన దగ్గర్నుండి వుత్తరం వచ్చింది.

"...నా అనుమతి లేకుండా పిల్లల్ని తీసుకు వెళ్ళగల్గారు! వార్తైనా సుఖంగా వుండడం యిష్టం లేదా? లేక మరో తల్లిని రడీగా వుంచారా? పిల్లల్ని తీసుకు వెళ్ళారు. కాని— యిప్పుడు నాలో పెరుగుతున్న "నా" అనేదాన్ని తీసుకు పోలేరుగా!!..."

అంతే! లోకం గొడ్డుపోలేదు. తనను చూసి కాకపోయినా, తన ఆస్తి అంతస్తులు చూసైనా పిల్లనిస్తారనుకున్నాడు. ఆ క్షణంలో అర్చనమీద కోపం, అసహ్యం మరొకర్ని పెళ్లి చేసుకునే నిర్ణయానికి దారితీశాయి.

కొన్ని రోజులకు జరిగిన అనంత్ పెళ్లికి అతని ఇద్దరు పిల్లలే సాక్షులు, బంధువులు, అతిథులు.

రెండు సంవత్సరాలు దాటాయి.

* * *

ఒకరోజు—

అద్దం ముందు నిలబడి తల దువ్వుకుంటున్నాడు అనంత్. హఠాత్తుగా అతని దృష్టి ఎర్రగా వాచిన చెవిమీద పడగానే భృకుటి ముడివడింది.

"ఏయ్! పోరా రాస్కెల్! మరీ మీదకొచ్చి అడుక్కుంటావేరా...వీడి అందానికి తోడు యింగ్లీషొకటి! కుష్ఠు వెధవ..." శరీరమంతా కుళ్ళిన పండులాగా, ఆ పండు మీద వాలే ఈగలు దులుపుకునే మొండి వేళ్ళుగల చేతులు, రక్తసిక్తమైన గాయాలపై దుమ్ము, దురద, బాధ.

అరె! తన ప్రతిరూపమే!! యిలా మారిందేమిటి? తనను ఎవరో హేళన చేస్తూ గెంటివేస్తున్నారు. లేదు తనకా రాత లేదు.

"లేదు." అని బిగ్గరగా అరిచాడు అనంత్.

అద్దంలో అతని ముఖం నవ్వుతోంది. ముచ్చెమటలు పట్టినందుకు, భయాందోళన అరుపు విని వైదేహి అదిరిపోయి భర్త వద్దకు వచ్చింది.

"ఏమిటండీ! అలా అరిచారేం!" అని అడిగితే తన చెవి చూపాడు.

"దోమో, ఈగో కుట్టింది. అంత మాత్రాన భయపడాలా!" అంటూ పకపకా నవ్వింది. ఆ మాటలకు ధైర్యం తెచ్చుకుందతని మనసు. కాని మూల ఏదో చిన్న అనుమానం.

అనుమానాలు భరించలేక, ఈ వ్యాధి వస్తుందని చెప్పిన డాక్టరే శరణ్యం అనుకుని బయల్దేరాడు అనంత్.

* * *

డాక్టర్ గదిలోనుంచి బైటకొస్తున్న పూలచీర కట్టుకున్న కుష్ఠు వ్యాధిగ్రస్తురాలిని చూసి ముఖం చికాకు చేసుకున్నాడు. ఆమెను చూసేసరికి అనంత్ శరీరం జలదరించింది. అబ్బా! ఏం ముఖంరా బాబు!! ఈ జబ్బు యింత అసహ్యకరమైన జబ్బా! చీరలోని పూల మాదిరే ఆమె శరీరమంతా మచ్చలు. ఎగుడు దిగుడు కురుపులు. బాబోయ్!!

ఒక్క క్షణం ఊపిరి గుండెల నిండా పీల్చుకుని డాక్టర్ గదిలోకి వెళ్ళాడు అనంత్. హలో! అనంత్.. అంటూ పల్కరించి కుర్చీ చూపించాడు డాక్టర్.

"డాక్టర్! రెండు సంవత్సరాల క్రితం ఏదో జబ్బు వస్తుంది నాకని చెప్పారూ.." అని అనంత్ అంటుండగానే డాక్టర్ మధ్యలో ఖండించి వేశాడు.


"లేదు. ఇక రాదు" అని.

"రాదా!!... మరలా చెప్పారేం?"

"కుష్ఠు వ్యాధి నీక్కాదు— నీ భార్య అర్చనకు"

"అర్చనా!!!..." అదిరిపోయాడు అనంత్

"అవును... తనకు కుష్ఠు వచ్చే సూచనలు తెలిసి ముందే మేల్కొంది అర్చన. ముందు ముందు తన రూపం ఎలా వుంటుందో వూహించుకుని, ఆ రూపం నువ్వు భరించలేవని, జీవితాంతం కుమిలి పోతావని ఆమె నా శరణు కోరింది తనను క్షణం కూడా విడిచి వుండలేని నిన్ను ఎలా నిన్ను దూరం చేయాలో కూడా ఆమె నాకు చెప్పింది. ఆ వ్యాధేదో నీకే వస్తున్నట్లు నా ద్వారా నీకు చెప్పించింది. నీ జీవితం నాశనం కాకుండా వుండేందుకు తన వ్యాధి రహస్యం దాచి వుంచింది అప్పుడే తెల్సిన ... పటిస్తూ కుష్ఠు రోగికి దూరంగా వుండాలంటూ క్షణక్షణానికి నీకు దూరం అవుతూ తను దూరంగా తప్పుకుంది. తాత్కాలికంగా






74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన

## నారసింహలేహ్యం

రిజిష్టర్డ్ ట్రేడ్‌మార్క్
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషులకు) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.

**పి. సి. ఏ. అండ్ కో.,**
పెందేపి 523373 [ప్రకాశం జిల్లా]

క్యాటలాగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.

## మూలశంకకు

త్వరగా నమ్మకమైన

## హెడన్‌సా

విరేచనముతో చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స అవసరములేదు!

# అర్చనా! అర్చనా!!

అందర్నీ, అన్నిటినీ దూరం చేస్తూ, నీ వంటే రోత పుట్టేలా, ఆమె మీద నీకు అసహ్యం పుట్టేలా ప్రవర్తించింది. నీనుండి విడిపోయి నీకు కల్పించి పుత్తరాలు వ్రాస్తూ తనకు కావల్సిన విధంగా నిన్ను మలుచు కుంది. కారణం—తన భర్త తనను పూర్తిగా మర్చిపోవాలని, తనుండగానే భర్తకు, పిల్లలకు ఒక దారి చూపాలను కోవడం, తను పూర్తిగా కనుమరుగై పోవాలన్న దృఢ నిశ్చయమే! పిల్లలు తను తల్లి ఒక దుష్టరోగని, తల్లిలేనివారు కాకూడదనే ఈ విధంగా నాటకం ఆడింది. అసలు... ఈ రహస్యం ఎప్పటికీ నీకు తెలియకూడదని నిబంధంతో జీవిస్తున్న త్యాగశీలి చెప్పొద్దన్న మనో ధైర్యం ముందు నీకీ రహస్యం చెప్పి బాధ్యత తీరిపోయిందని చేతులు దులుపుకుంటూ నేను ఓడి పోయాను". భారంగా నిట్టూర్చి అగ్ని పర్వతం లాంటి రహస్యాన్ని వెళ్లగక్కాడు డాక్టర్.

"డా.. క్ట...ర్— ?!" మనోవేదనకు బలైపోతున్నఅనంత్‌కు ఒక్కొక్కటే గురు రాసాగాయి

"అబ్బబ్బ! ... వెన్నెల రేపుం టుందిగా!..."

"మిమ్మల్నెందుకు చూడాలి? మీరు నన్ను చూడ్డం లేదంటే!"

"వద్దండి! వద్దు. ఈభయంకరమైన వ్యాధి ఇంకొకరికి సోక కూడదు. అది మరొకర్ని పరించకముందే ఇక్కడ్నించి వెళ్ళిపోవడం మంచిది." "మిమ్మల్ని ఓదార్చే నేర్పుగాని, సేవలు చేసే ఓర్పుగాని నాకు లేదు నాకు నా సౌఖ్యం కంటే భవిష్యత్ ముఖ్యం. పిల్లలు మనిద్దరో ఏ ఒక్కర్నీ ఏవగించుకోవడం నాకిష్టంలేదు"

"...ఇప్పుడు నాలో పెరుగుతున్న "నా" అనేదాన్ని తీసుకుపోలేరుగా!"

అర్చనలో పెరిగే "నా"—ఈ భయంకర మైన జబ్బన్నమాట! ఎంత అబ్బురు తను. తను గర్భిణి కాబోతుందేమో అనుకున్నా డప్పుడు. అర్చన అనాదరణలో ఎంతటి ఆదరణ దాగివుంది!

ఆమె ద్వంద్వార్థపు మాటల్లోని గూఢార్థం ఇప్పుడు బోధపడింది అనంత్‌కు వెంటనే అన్నాడు—

"డాక్టర్! అర్చన ఇప్పుడెక్కడ వుంది?"

"ఈపాటికి నీకు అందనంత దూరం వెళ్ళిపోయే వుంటుంది. ఇదిగో తన పుట్టింటి ఆస్తిని తన పిల్లలపేర వ్రాసిన వీలునామా! ఇప్పుడే ఇచ్చి వెళ్ళింది."

"ఇప్పుడా!!... ఎక్కడా?" అరిచినట్లు గానే అడిగాడు అనంత్

"ఆవేశపడకు అనంత్! నీ కంట కన్నీరు చిందకూడదనే ఆమె చివరికోర్కె. చిందే కన్నీటితో ఆమె హృదయావేదనా జ్వాలలు ప్రజ్వరిల్లుతాయేగాని చల్లారదు"

"లేదు డాక్టర్! లేదు. నా దేవతను చూడాలి."

"నువ్వు నిజంగా దురదృష్టవంతుడివి. అనంత్ నీవొస్తున్న అడుగుల సవ్వడిని గ్రహించి, నీవు వస్తున్నావని బెదురుతో, దుఃఖంతో బైటకు వెళ్ళిపోతూ లోపలికి వచ్చే నీకు ఎదురుపడిన అర్చనలో పెరిగి పోయిన వ్యాధి పూర్తిగా తినేస్తుండడం నీవు చూడలేదా అనంత్!" అన్న డాక్టర్ మాటలు విని కొయ్యబారిపోయాడు అతను.

గదిలో నుంచి తనకు ఎదురు పడినది! పూలచీరామె!! ఆమె!!... అయితే!—ఆమె! అర్చనా!!...

అంతే!—

డాక్టర్ వద్దనుండి బైటకు గాలిలా దూసుకొచ్చాడు అనంత్. అనంతమైన ఆవేదనకు లోనయ్యాడు అనంత్. భూమి దద్దరిల్లేలా అరిచాడు.

"అర్చనా!!..."

జవాబు లేదు. కనిపించలేదు. అతని అరుపుకు భయపడి చెట్లమీద పక్షులు గొల్లున అరుస్తూ పైకెగిరిపోయాయి.

ఆంధ్రపత్రికలో

ప్రతిరోజూ

* మన సినిమాలు
* బైస్కోపు
* మా ఊరి సమస్య
* దిన ఫలం

చదవండి!